పోలీస్ కమిషనరేట్లలో ..

సిటీబ్యూరో, జనవరి 26(నమస్తే తెలంగాణ): పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 76వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అంబర్ పేట్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ అండ్ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో నగర జాయింట్ సీపీ(అడ్మిన్) పరిమళ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బంజారాహిల్స్ కారు ప్రమాదం ఘటనలో..

సినీ నటుడితో పాటు కారు నడిపిన వ్యక్తి అరెస్ట్

- లైసెన్స్ లేని వ్యక్తికి కారు ఇచ్చిన నటుడు హర్షవర్ధన్
- ఇద్దరిపై కేసు నమోదు

బంజారాహిల్స్,జనవరి 26: బంజారాహిల్స్‌లో అతివేగంతో కారు నడిపి ఓ వ్యక్తి మృతికి కారణమైన ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు సినీనటుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సమీపంలో అతివేగంగా వచ్చిన ఓ మహేంద్ర థార్ కారు అదుపుతప్పి ఫుట్‌పాత్ మీదకు వెళ్లడంతో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మరో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి కారు నడిపిన వ్యక్తిని నిజామాబాద్‌లోని అశోక్‌నగర్‌కు చెందిన మాడే సాంకేత్ శ్రీనివాస్ అలియాస్ తేజ(23)గా గుర్తించారు. నిజామాబాద్ పట్టణానికి చెందిన హర్షవర్ధన్ సాదుల అనే సినీనటుడు 'అర్జున్ దేవర' అనే సినిమాలో నటిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. అతడితోపాటు కొంత మంది స్నేహితులు బంజారాహిల్స్ రోడ్ నం.13లోని శ్రీసాయి మాన్షన్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని ఎయిర్‌లైవ్ పబ్‌లో మద్యం సేవించి బయటకు వచ్చిన రాకేశ్ అనే స్నేహితుడిని పికప్ చేసుకుని రావాలంటూ హర్షవర్ధన్ సూచించడంతో మాడే సాంకేత్ శ్రీనివాస్ అలియాస్ తేజ, కార్తిక్ అనే యువకుడితో కలిసి హర్షవర్ధన్‌కు చెందిన మహేంద్ర థార్ కారును తీసుకుని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సర్కిల్ సమీపంలో యాక్సిడెంట్ చేశారు. ఈ ఘటనలో గుర్తుతెలియని వ్యక్తి(45)అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలపాలయ్యారు. కాగా, ఈ ప్రమాద ఘటనలో హర్షవర్ధన్‌తో పాటు మిగిలిన స్నేహితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించిన పోలీసులకు ముందుగా కారు నడిపింది కార్తిక్ అని చెప్పారు. అయితే సీసీ ఫుటేజీలతో పాటు ఇతర ఆధారాలతో కారు నడిపింది సాంకేత్ శ్రీనివాస్ అని తేలింది. దీంతో శ్రీనివాస్‌ను ఏ-1గా చేర్చిన పోలీసులు, అతడికి లైసెన్స్ లేదనే విషయం తెలిసినా కారును ఇచ్చి పరోక్షంగా ప్రమాదానికి కారణమైన కారు యజమాని హర్షవర్ధన్‌ను ఏ-2 నిందితుడిగా చేర్చారు. ఈ మేరకు నిందితులపై బీఎన్ఎస్ 105(2), 125(ఏ) రెడ్‌విత్ 3(5)తోపాటు పీడీపీపీ యాక్ట్, ఎంవీ యాక్ట్‌ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు వారిని ఆదివారం రిమాండ్‌కు తరలించారు.

అరెస్టయిన సినీ నటుడు హర్షవర్ధన్, సాంకేత్ శ్రీనివాస్

పోలీసు యూనిఫామ్ ఎంతో గౌరవ ప్రదమైనది

సైబరాబాద్ కమిషనరేట్‌లోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాఆవిష్కరించిన సీపీ అవినాష్ మహంతి

- బాధ్యతగా భావించి ప్రజలకు సేవచేయాలి
- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

సిటీబ్యూరో, జనవరి 26(నమస్తే తెలంగాణ): పోలీస్ యూనిఫామ్ ఎంతో గౌరవప్రదమైదని, బాధ్యతగా భావించి, పోలీసులు అంకిత భావంతో ప్రజలకు సేవ చేయాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. ఆదివారం సైబరాబాద్ కమిషనరేట్‌లోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీపీ దేశ స్వాతంత్ర్యం కోసం వీర మరణం పొందిన మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ పోలీసులు, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1950లో జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, నాటి నుంచి భారత దేశం గణతంత్రంగా అవతరించిందన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన 29మంది పోలీసు సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలు, 18మందికి ఉత్కృష్ట సేవా పతకాలను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి.జోయల్, మాదాపూర్ డీసీపీ డా.వినీత్, మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి, బాలానగర్ డీసీపీ కె.సురేశ్‌కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, శంషాబాద్ డీసీపీ రాజేశ్, క్రైమ్ డీసీపీ కె.నర్సింహ, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ విభాగం డీసీపీ సృజన, ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్, ఎస్‌బీ డీసీపీ సాయిశ్రీతోపాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీజీపీ కార్యాలయంలో..

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త క్రిమినల్ చట్టాలపై హ్యాండ్ బుక్ ప్రిపేర్ చేస్తున్నామని అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా అన్నారు. ఈ హ్యాండ్ బుక్‌ను తెలుగులో సైతం అనువదిస్తున్నట్టు పేర్కొన్నారు. డీజీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అడిషనల్ డీజీపీ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణ స్పోర్ట్స్, డ్యూటీ మీట్‌ను నిర్వహించనున్నామన్నారు. జైళ్ల శాఖలో గ్రీన్ ప్రిజన్స్ ఇనిషియేటివ్‌లో భాగంగా 530 కేడబ్ల్యూ సోలార్ పవర్ సిస్టమ్‌ను వినియోగించాలని భావిస్తున్నట్టు తెలిపారు. తద్వారా 20శాతం విద్యుత్తు బిల్లులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ రమణకుమార్, సీఎస్ఓ యోగేశ్వరావు, డీజీపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అబ్కారీ భవన్‌లో..

అబ్కారీ భవన్‌లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరి కిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి బి కమలాసన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండా వందనం చేశారు. అంతకుముందు కమిషనర్, డైరెక్టర్ ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు, జాయింట్ కమిషనర్లు ఖురేషీ, కేఏబీ శాస్త్రి, బెవరీస్ జనరల్ మేనేజర్ అబ్రహం, అసిస్టెంట్ కమిషనర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, చంద్రయ్య, డిప్యూటీ కమిషనర్లు దశరథ్, రఘురాం, శ్రీధర్, శీలం శ్రీనివాస్, రంగారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

డీజీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా

జూలై తర్వాత

జరిగిన ఆక్రమణలపై దృష్టి

- ఇప్పటి వరకు వంద ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గూగుల్ మ్యాప్‌లు, సర్వేఆఫ్ ఇండియా సహకారంతో ఆక్రమణల గుర్తింపు
- త్వరలోనే కూల్చివేతలుంటాయంటున్న హైడ్రా బృందం

సిటీబ్యూరో, జనవరి 26(నమస్తే తెలంగాణ): ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులలో కబ్జాలను తేల్చాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. జూలై 2024లో హైడ్రా ఏర్పాటు తర్వాత చెరువుల్లో ఆక్రమణలను మొదట గుర్తించి ఆ తర్వాత పాత వాటిపై దృష్టి పెడదామంటూ హైడ్రా అధికారులకు రంగనాథ్ సూచించారు. 'ప్రజావాణి'లో హైడ్రాకు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఎక్కడైతే చెరువుల ఆక్రమణలు కొనసాగుతున్నాయో వాటిని మొదట క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు తగిన ఆధారాలు సేకరించే పనిలో హైడ్రా బృందం తలమునకలై ఉన్నది. ఇదే క్రమంలో ప్రభుత్వ స్థలాలు, పార్కులపై వస్తున్న ఫిర్యాదులను కూడా పరిశీలిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు హైడ్రాకు వచ్చిన మొదటి నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో సుమారుగా వెయ్యి వరకు ఓఆర్ఆర్‌లోని చెరువుల ఆక్రమణలకు సంబంధించినవే ఉన్నాయి. ఆగస్టు నుంచి ఇప్పటి వరకు ఆయా చెరువుల్లో ఆక్రమణలు ఎలా జరిగాయన్న దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు సంబంధించి స్థానికులు, ఫిర్యాదుదారులను కలిసి వివరాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా పదిహేను మంది హైడ్రాకు సంబంధించిన అధికారులు ఈ పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. తాము సేకరించిన సమాచారాన్ని హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత వాటిపై చర్యలకు సంబంధించి నిర్ణయం జరుగుతుంది. అయితే తమ వద్దకు వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి ఇరుపక్షాలను హైడ్రా ఆఫీసుకు పిలిచి మాట్లాడి ఆ తర్వాత సంబంధిత శాఖల అధికారుల నుంచి సమాచారం తీసుకుని ఆ తర్వాత కూల్చివేతలకు వెళ్తామని హైడ్రా బృందం చెబుతున్నది. వందకు పైగా ఫిర్యాదులపై గ్రౌండ్‌వర్క్ పూర్తయిందని, త్వరలోనే వీటికి సంబంధించి చర్యలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

త్వరలోనే ఆక్రమణల తొలగింపు

హైడ్రా ఏర్పాటుకు ముందు జరిగిన ఆక్రమణలలో పర్మిషన్ ఉన్నా లేకున్నా ఎట్టి పరిస్థితుల్లో నివాసాలను కూల్చేయమని, కమర్షియల్‌గా వినియోగించే వాటిని మాత్రమే కూల్చేస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. ఇదే క్రమంలో ఆగస్టు నుంచి జరిగిన ఆక్రమణలను గూగుల్ మ్యాప్స్, ఎన్ఆర్ఎస్‌సీ, సర్వేఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా ఆగస్టుకు ముందు ఉన్న చిత్రాలను ఆ తర్వాత చిత్రాలను పోల్చి చూసి ఎక్కడైతే ఆక్రమణలు జరిగాయో వాటిపై చర్యలకు దిగుతామని హైడ్రా బృందం చెబుతున్నది. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు గుర్తించిన బీరంగూడ, అమీన్‌పూర్, గాజుల రామారం తదితర చెరువుల ఆక్రమణలను తొలగించడానికి హైడ్రా సిద్ధమైంది. అయితే తాము చెరువుల ఆక్రమణలపై హైడ్రా చర్యలకు పూనుకునే క్రమంలో అక్కడి నుంచి ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానంగా కేవలం ప్రాథమిక నోటిఫికేషన్ ఆధారంగానే చర్యలకు దిగాలని రంగనాథ్ చెప్పినట్లు సమాచారం. ఇప్పటివరకు ఓఆర్ఆర్ పరిధిలో తుదినోటిఫికేషన్ వచ్చిన చెరువుల సంఖ్య వందలోపే ఉండగా.. మిగతా వాటికి ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రైమరీ నోటిఫికేషన్ తర్వాత ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు.. ఇతరత్రా అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్‌ను ఆలస్యం చేస్తున్నారంటూ హైడ్రా కమిషనర్ అంతర్గతంగా తమ అధికారులతో చర్చించారు. దీనిపై ప్రాథమిక నోటిఫికేషన్ ఇవ్వగానే బఫర్ జోన్‌లోపల ఉన్న ఆక్రమణలను గుర్తించి చర్యలకు దిగాలని చెప్పారు. దీంతో త్వరలోనే హైడ్రా చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై బుల్డోజర్లు పంపడానికి సిద్ధమైంది.

ఐదేండ్లుగా మైనర్‌పై లైంగికదాడి

- పెండ్లి చేసుకుంటానంటూ కార్డుల పంపిణీ
- మెహందీ రోజున ఉడాయింపు..
- యువకుడిపై కేసు నమోదు

బంజారాహిల్స్,జనవరి 26: ప్రేమిస్తున్నానని ఓ బాలికను నమ్మించి ఐదేండ్లుగా లైంగికదాడికి పాల్పడుతుండటంతో పాటు పెండ్లి చేసుకుంటానంటూ మెహందీ రోజున ఉడాయించిన ఓ యువకుడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని కాజానగర్‌లో నివాసం ఉంటున్న మహ్మద్ షోయబ్(22) అనే యువకుడు చెఫ్‌గా పనిచేస్తుంటాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న యువతి (20)తో ఐదేండ్లుగా పరిచయం ఉన్నది. ఆమె మైనర్‌గా ఉన్నప్పుడే ప్రేమిస్తున్నానని నమ్మించి శారీరకంగా లోబర్చుకున్నాడు. పలుమార్లు లైంగికదాడికి పాల్పడటంతో ఆమె గర్భం దాల్చింది. ఈ విషయం యువతి కుటుంబసభ్యులకు తెలియడంతో వ్యవహారం మొత్తం బయటకు వచ్చింది. దీంతో షోయబ్‌ను నిలదీయగా తాను ఆమెను పెండ్లి చేసుకుంటానని పలుమార్లు తప్పించుకున్నాడు. ఎట్టకేలకు ఈనెల 25వ తేదీన పెండ్లి చేసుకుందామంటూ చెప్పడంతో వధువు కుటుంబసభ్యులు అన్ని ఏర్పాట్లు చేసి పెండ్లి కార్డులు కూడా ప్రింట్ చేసి అందరికీ పంచారు. కాగా, ఈనెల 24న సాయంత్రం వధువు ఇంట్లో మెహందీ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. అయితే రాత్రి గడిచినా షోయబ్ రాకపోవడంతో మెహందీ ఫంక్షన్ రద్దు చేసుకున్నారు. అతడికి ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో ఇంటికి వెళ్లి ఆరా తీయగా.. ఇంటికి తాళం వేసి ఉన్నది. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన యువతి శనివారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మైనర్‌పై ఐదేండ్లుగా లైంగికదాడికి పాల్పడిన మహ్మద్ షోయబ్‌పై బీఎన్ఎస్ 69తోపాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మైనర్‌తో పెండ్లి.. లైంగికదాడి

అదనపు కట్నం కోసం వేధింపులు

నిందితులపై కేసు నమోదు

బంజారాహిల్స్, జనవరి 26: ఓ మైనర్‌ను ప్రేమ పేరుతో లోబర్చుకుని లైంగిక దాడికి పాల్పడటంతో పాటు పెండ్లి చేసుకుని వేధింపులకు గురి చేస్తున్న యువకుడితో పాటు కుటుంబసభ్యులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న బాలిక(17)తో ఏడాది కిందట షూటింగ్స్‌లో లైట్‌మెన్‌గా పని చేస్తుండే కె.ఆనంద్(24) అనే వ్యక్తి పరిచయం పెంచుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలోకి వచ్చి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ప్రేమిస్తున్నానని నమ్మబలికాడు. దీంతోపాటు అతడి తల్లి పద్మ, సోదరి వరలక్ష్మి ఆమెను కలిసి బలవంతంగా ఆనంద్‌తో పెండ్లికి ఒప్పించారు. కాగా, పెండ్లయిన తర్వాత గంజాయి సేవించడం, రాత్రంతా బయటకు వెళ్లి అవారాగా తిరగడం వంటివి చేస్తున్నాడు. దీంతోపాటు బాలికను తీవ్రంగా వేధిస్తుండటంతో పాటు పలుమార్లు దాడి చేశాడు. ఆనంద్ కుటుంబసభ్యులు సైతం మానసికంగా వేధించడంతో పాటు రూ.20లక్షలు తీసుకురావాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టాడు. గతంలోనే రెండు తులాల బంగారం తాము ఇచ్చామని, అదనంగా డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదంటూ బాలిక కుటుంబసభ్యులు తేల్చి చెప్పడంతో ఇటీవల ఆమెను పుట్టింట్లో వదిలిపెట్టారు. ఈ మేరకు బాధిత బాలిక ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడు ఆనంద్‌తో పాటు అతడి కుటుంబసభ్యులపై బీఎన్ఎస్ 65(1), 85, 118(2), పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్న నిరోధక చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

షట్టర్ లిఫ్టింగ్ దొంగలు అరెస్టు

సిటీబ్యూరో, జనవరి 26(నమస్తే తెలంగాణ): నార్త్‌జోన్‌లో జరిగిన వరుస జరిగిన 12 షట్టర్ లిఫ్టింగ్ దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు. ఓ మైనర్‌తోపాటు ఇద్దరు పాత నేరస్తులను అరెస్ట్ చేసినట్లు నార్త్‌జోన్ డీసీపీ రష్మిపెరుమాల్ వెల్లడించారు. నిజామాబాద్‌కు చెందిన జూనియర్ రాజేంద్ర సింగ్‌పై గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 23 కేసులున్నాయి. బాన్సువాడకు చెందిన బండసింగ్‌పై నాలుగు కేసులున్నాయి. బండ సింగ్ బంధువైన మైనర్‌ను తమ ముఠాలోకి చేర్చుకున్నారు. ఈ ముగ్గురు బస్సులో హైదరాబాద్‌కు వచ్చి గాంధీ దవాఖాన పార్కింగ్‌లో ద్విచక్ర వాహనాలు అపహరించి, ఆ వాహనాలపై ఖాళీగా తాళాలు వేసిన షట్టర్లను ఎక్కడ దొంగిలించవచ్చని రెక్కీ నిర్వహిస్తారు. ఇలా హైదరాబాద్‌కు వచ్చిన ఈ ముగ్గురు తిరుమలగిరి, కార్ఖాన, చిలకలగూడ, ఆర్‌సీపురం, మియాపూర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో షట్టరు లిఫ్ట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ దొంగతనాలను ఛేదించేందుకు నార్త్ జోన్ క్రైమ్ టీమ్ బృందం ఘటన స్థలిలోని పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు డీసీపీ వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-326945

OLD AGE HOME

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-326937

BUSINESS OFFER

★ Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332.
NT-337722

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326646

PLOT FOR SALE

★ సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596.
NT-326638

★ సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598.
NT-337373

HMDA PLOTS

★ HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899.
NT-337776

PLOTS & LANDS FOR SALE

★ చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940.
NT-337725

LAND FOR SALE

★ మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716.
NT-337362

BUILDING & CONSTRUCTION

★ కేవలం 1,700/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. 6303322780.
NT-327010

HOUSE FOR SALE

★ Residential / Rental Purpose Area: 133 Sq.yards, G+3, Tukaramgate, Near Indira Gandhi Statue (Monthly Rent: 45,000/-). Ph: 9989981119 / 8008006669.
NT-327011

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

★ Female Wardens with Graduation for Ashray Akruti (HI) Girl's Hostel, Leelanagar, Ameerpet, Hyd. Attractive Sal. with Accomodation. Age: 35 to 45 yrs. Ph: 9100779274, 9642299223.
NT-99649

★ Male Wardens with Graduation for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Sal. with Accomodation. Age: 35 to 45 yrs. Ph: 8106841115, 9000111148.
NT-99650

WANTED

★ రెడీమిక్స్ ప్లాంట్ కొరకు ఎలక్ట్రికల్ వర్క్స్ తెలిసిన 2-3 సంవత్సరాల అనుభవం వున్న ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ కావలెను. Qualification: ITI (Electrical), వర్క్ లొకేషన్: Gandimaisamma, హైదరాబాద్, సంప్రదించవలసిన నెంబర్: 91-8978192187.
NT-83

★ Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను. (Hyd నుండి 60 కి.మీ.), ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605.
NT-329061

LOST

★ I, CHINCHELPET HEMALATHA W/o Chinchelpet Narsimulu, R/o. H.No: 24-513/1, Ranga Reddy Nagar, Quthbullapur (M), Medchal - Malkajgiri Dist, Hyderabad, T.S. I Lost my original Sale Deed linked Document No. 6723/2004, While I was travelling from Patancheru to Ibrahimpatnam. If anybody found please contact no: 9989057206.
NT-329062

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

బంజారాహిల్స్: 9182777805 | ఉప్పల్, తార్నాక: 9182777209 | అమీర్‌పేట్, మెహదీపట్నం: 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం: 9182777808 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్: 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్: 9182777205

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | Syndicate
రికవరీ సెక్షన్ ఆర్ఓ రంగారెడ్డి
హయత్‌నగర్ బ్రాంచ్ (13315)
డి.నెం.7-76, నేషనల్ హైవే-9, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505. ఫోన్ నెం.040-24200300

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటారుకు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క నార్సింగి బ్రాంచి అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారుల నుండి కెనరా బ్యాంక్ హయత్‌నగర్ బ్రాంచి (13315)కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 28 ఫిబ్రవరి 2025న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ.

ఇ-వేలం తేది & సమయం: 28-02-2025న మ. 12.30 గం. నుండి మ. 01.30 గం. వరకు (అమ్మకం ముగిసేంత వరకూ ప్రతిసారీ 10 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపులతో) బయానా దాఖలుకు చివరి తేది: